Regd. No. H/NL 18

ఏడాదికి 50 పైసలు

శుక్రవారం 31-3-1978

ఎగ్జిబిటర్లకు నదవకాశము

మావద్ద

బ్లాక్ బస్టర్స్, కాంత, రణభేరి

మంచి ప్రింట్లు గలవు.

వెంటనే బుక్ చేయించుకోగలరు.

Sd. జిలానిబాషా

7/78, రంగనాయకులపేట – నెల్లూరు

గమనిక : KALEE-8 ప్రొజెక్టర్

క్యామెరా ఎక్విప్‌మెంట్ రీజనబుల్‌గా ని,

అమ్మకానికిగాని యివ్వబడును.

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వేంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 13

Quality is the
Opeciality
OF
A. B. TELEVISION
PHONE 55
Cure and Care is the
speciality of
Healing Art Centre
PHONE 487

మంత్రులు హోమం, వెంకటస్వామి లోక్‌సభ సభ్యులుగానే వుండిపోతారా?

మంత్రివర్గ పునర్నిర్మాణం కాంగ్రెసు పునర్విభజన?

(మా హైదరాబాదు ప్రత్యేక విలేఖరి)

శాసనసభా సమావేశాలు నిర్దేశించిన పద్ధతిలో చక్కగా సాగిపోతున్నాయి. ఆర్థికమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్రానికి ఈ ప్రభుత్వ విధానాలు ప్రతిధ్వనించలేదు. అసలు ఒక విధానాన్ని రూపొందించుకోవడానికి ప్రభుత్వానికి వ్యవధే లేకపోయింది. మరికొన్ని రోజుల్లో కొత్తప్రభుత్వం తన విధానాలను ప్రకటిస్తుంది.

చెన్నారెడ్డిపేరు విడిగానే తెలంగాణా ఉద్యమం గుర్తుకు రావడం సహజం. అలే అప్పటి చెన్నారెడ్డికి ఇప్పటి చెన్నారెడ్డికి చాలాభేదం ఉంది. రాష్ట్ర విభజన వ్యవస్థ్రే శేదని, ప్రాంతీయ దోరణిలో ఆలోచించడం తగదని ముఖ్యమంత్రి చెన్నారెడ్డి స్పష్టంగా చెప్పాడు. మంత్రివర్గంలో, శాఖల కేటాయింపులో ఆంధ్రా ప్రాంతీయులకు న్యాయం జరగలేదన్న విమర్శకు అర్థంలేదనీ; మొత్తం మంత్రివర్గం, పరిపాలనా యంత్రాంగాలను దృష్టిలో పెట్టుకొంటే ఈ అసత్యస్రై ఉండదనీ; హై కోర్టు ప్రధాన న్యాయమూర్తివంటి గౌరవస్థానం, ఇంకా కొన్ని కార్పొరేషన్ల అధిపత్యాలు, స్పీకర్ వగైరా పదవులు ఆంధ్ర ప్రాంతాలకే వచ్చాయని అయనంటాడు.

ఏమైనా, ఎంత సమర్థించినా అది అసంతృప్తే! అందుకే దాన్ని కప్పిపుచ్చడానికి, ఈ శాసనసభా సమావేశాల తర్వాత మంత్రివర్గంలోనూ, శాఖల్లోనూ మార్పులు చేయదలిచాడు ముఖ్యమంత్రి. అందులో ముఖ్యంగా జరగబోతున్న మార్పు - ఎం. ఎం. హాషిం, కె. వెంకటస్వామిగార్లను మంత్రి పదవులనుంది తప్పించడం. వారిద్దర్నీ లోక్‌సభ సభ్యులుగానే కొనసాగనివ్వడం 'కాంగ్రెస్' అధిష్టానవర్గం అభీష్టం. 'మంత్రిత్వాలకోసం వారు లోక్‌సభకు రాజీనామాలు చేయడం, ఆ రెండు స్థానాలకు ఉపఎన్నికలు జరగడం- ఎందుకొచ్చిన పెద్దచదువు అదే అనే అభిప్రాయం ఢిల్లీ వర్గాల్లో ఉంది. లోక్‌సభలో తమ బలాన్ని పెంచుకోవడం; ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపుపొంది, వై. బి. చవాన్‌ను ప్రతిపక్ష నాయకత్వం నుంది దింపాలనే గట్టి పట్టుదలతోవున్న 'కాంగ్రెస్' ఇప్పుడు అనివార్యంగా ఉప ఎన్నికల ఉపద్రవం తెచ్చిపెట్టుకోదలచు

-కొరవ 7 వ పేజీలో



శ్రద్ధాంజలి

'లలిత శివజ్యోతి సినీ స్టూడియోస్' సంస్థ అధినేత

"మానవతి', 'చరణదాసి', 'లవకుశ',

'రహస్యం', 'సతీసావిత్రి' చిత్రాల నిర్మాత,

సౌమ్యుడు, సహృదయుడు

అల్లా రెడ్డి శంకర రెడ్డిగారు

తే 22—3—78 ది రాత్రి (వేకువన) 2 గంటలకు స్వర్గస్థులైరి.

వారి ఆత్మ సద్గతికి భగవంతుని ప్రార్థిస్తూ–

—కుటుంబ సభ్యులు

—బంధుమిత్రులు

రాజ్యసభఎన్నికలు కాంగ్రెస్‌కు జనతాయే ముఖ్యమైంది!

రాజ్యసభ ఎన్నికలలో ఆశ్చర్యకరమైన విషయం- కాంగ్రెసు ఉపాధ్యక్షుడు ఎస్. కె. పాటిల్ ఓడిపోవడమే! ఏ కాంగ్రెసుకూ చెందకుండా, స్వంత ఓట్లు లేకుండా, ఆయన ఏ ధైర్యంతో నిలిచాడో ఆశ్చర్యమే! పాతగొప్పలు, పాతహోదాలు, వృద్ధాప్యంలో వ్యక్తిగతమైన విలువ, స్థానము లేకుండాపోయాయని గోపాలల ఓటమి చాటిచెప్తుంది!

ఈవారం విశేషాలు

గెల్చినవారిలో ముఖ్యులు పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయిన జనతానాయకుడు పీలూమోడి, కాంగ్రెసు కార్యదర్శి కె. సి. పంత్, బి. పి. మౌర్య; రాజ్యసభలో ఇందిరాకాంగ్రెసు నాయకుడు కమలాపతి త్రిపాఠీ ముఖ్యులు. హిమాచల్‌ప్రదేశ్‌లో పాటియాలా మహారాణిని ఓడించి జనతా రాజ్యసభ సభ్యురాల్ని చేసింది.

రాజ్యసభ ఎన్నికలలో చెప్పుకోదగిన విశేషం- ఏ పార్టీకి చెందిన అధికార అభ్యర్థులు ఓడిపోకపోవడం అంటే వ్యక్తుల కంటే, పార్టీలకు ప్రాధాన్యత హెచ్చిందన్నమాట. ఆంధ్రలో మాత్రం తాము బలపరచదలచుకున్న అభ్యర్థి విజయానంతరం ఇందిరాకాంగ్రెసుకు పోటాపోటీ అనుమానంతో, కాంగ్రెసుపార్టీ తన ఓట్లన్నిటిం జనతాఅభ్యర్థికిచ్చి గెలిపించింది. అంటే కాంగ్రెసువాళ్ళకు ఇందిరాకాంగ్రెసుకంటే, జనతాపార్టీయే ముఖ్యంగా కన్పడిందన్నమాట. కాంగ్రెసు అనుసరిస్తున్న ఈ వైఖరి ఆపార్టీని నిశ్శేషం చేసివేస్తుంది. దేశంలో వుండేది ఒకే కాంగ్రెసుపార్టీ అది ఇందిరాకాంగ్రెస్ అని ఇందిరాగాంధీ చెప్పినమాట అక్షరాలా నిజమయ్యేట్టుంది.

జనతాపార్టీలోని అంతరంగిక విభేధాలు ఒక్క రాజస్థానులో నష్టం కల్గించినట్టుంది; మగ్గురు అభ్యర్థులను గెల్పించుకునే అవకాశమున్నా, ఇద్దరే విజయం పొందారు. తమిళనాడులో అభ్యర్థి నిర్ణయంలో జనతా దెబ్బతిని తగపట్టకు వచ్చింది. ఏమైనా ఈ ఎన్నికలతో రాజ్యసభలో జనతా తనబలాన్ని పెంచుకున్నది.

, , ,

పెద్దవాళ్ళుకూడా ఇంత మతిలేకుండా మాట్లాడుతారా అనిపిస్తుంది -శ్రీమాన్ జగజ్జీవన్‌రాం గారి ఢిల్లీ ఉపన్యాసం చదివితే! మేధావులనే వాళ్ళు తమ బాధ్యతలు నిర్వర్తించడంలేదట;

—8వ పేజీలో

పౌరహక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం పోరాటం సాగిస్తున్న 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' సంస్థ

ప్రజాస్వామ్యం చరిత్రలో తొలిసారిగా ఎప్పుడు మొట్టమొదటి దెబ్బ- చావుదెబ్బ. పౌరహక్కులకే నన్నది జగమెరిగిన సత్యం. పౌరహక్కుల 'పవిత్రత', 'ఉదాత్తత'లనుగూర్చి ఉపన్యాసాలు దంచని రాజకీయనాయకుడుండడు. అవి గాలికి కొట్టుకపోతున్నప్పుడు, ధూళిలో కలిసిపోతున్నప్పుడు నోరుతెరిచే నాయకుడూ ఉండడు! పౌరహక్కుల పరిరక్షణ కోసమంటూ ఆడపాదడపా సంఘాలు తలెత్తడం, సభలు సమావేశాలు జరిపి సావేశంగా మాట్లాడ్డం, పెద్దపెద్ద మాటలతో తీర్మానాలు గీర్మానాలు రాసుకోడం... ఈ తంతు అంతా సజావుగా జరిగిపోతున్నా, మరొక వైపు సమయం వచ్చినప్పుడంతా పౌరహక్కుల పీక నొక్కే స్థానే ఉన్నాయి మన ఘనత వహించిన ప్రభుత్వాలు. నోరు నొక్కినప్పుడంతా, నిష్కారణంగా నిరాధారంగా జైల్లో కుక్కినప్పుడంతా, మూగగా నిస్సహాయంగా చూస్తున్నామేకానీ, 'ఇది అన్యాయం' అని గొంతెత్తి అరిచినవారు, ప్రతిఘటించినవారు ఎందరున్నారు? ఎక్కడో ఎప్పుడో ఒకరో ఆరో ఎదురుతిరిగినా, అది అరణ్యరోదనం అవుతూ ఉంది.

అంతెందుకు? మొన్నటికి మొన్న, ఎమర్జెన్సీకాలంలో, మన నెల్లూరులోనే, మన కళ్లెదుట్నే ఒక పత్రికా సంపాదకుడి చేతులకు సంకెళ్ళు బిగించి నడివీధుల్లో పెరేడ్ చేయించడమేగాక, పోలీసు కస్టడీలో పరమహీనంగా అవమానించి హింసించిన సంగతి అందరికీ తెలుసు. ఆ దుర్భర దౌర్భాగ్యపు రోజుల్లో సైతం 'ఇది అన్యాయం' అని స్పష్టంగా చెప్పింది ఒక్క 'జమీన్‌రైతే'. అతని నేరాలతో నిమిత్తంలేదు; నేరంచేస్తే శిక్ష విధించేది కోర్టు; ముద్దాయిని నీచంగా హేయంగా హింసించే హక్కు పోలీసుకు లేదని అప్పుడే నిర్భీతంగా రాసింది 'జమీన్‌రైతు'.

అటువంటి సంఘటనలు-పౌరహక్కుల గొంతు మెత్తగా నలిపేసిన దుస్సంఘటనలు- దేశంలో లక్షలాదిగా జరిగాయి ఆ ఎమర్జెన్సీ కాలంలో. జనా పౌరహక్కుల సంఘాలుకానీ, ప్రజాస్వామ్య పరిరక్షణ సంఘాలుకానీ ఏమీ చేయలేకపోయాయి; పటిష్టంగా పనిచేయలేకపోయాయి; తమ వ్యక్తిత్వాన్ని నిలువుకొని, ఆ ప్రవాహానికి ఎదురీదలేకపోయాయి. మానవ హక్కులను కాపాడలేకపోతే పోయాయి; కనీసం తమ నిరసననైనా నిర్ద్వంద్వంగా నిష్కర్షగా నిర్భయంగా ప్రకటించలేకపోయాయి.

'గోపి'

నిజానికి అదెవరి తప్పూకాదు. పౌరహక్కుల పరిరక్షణ అన్నే మానవతా ఉద్యమమే మనదేశంలో ఇప్పటిదాకా ప్రవేశించలేదు. కొన్ని సంఘాలైతే ఉన్నాయి; అవి దేశవ్యాప్తంగా విస్తరిలుతున్నాయి కూడా. ఐతే వాటి వనరులు వసతులు చెప్పుకోదగినంతగా లేకపోవడంవల్లనో, మరేకారణాలవల్లనో అవి నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి; సమాజంలో విశ్వాసం, చైతన్యం కల్గించలేకపోతున్నాయి.

కాంట్రీ జక ఏ అంతర్జాతీయ సంస్థనుంచో ఉత్తేజం ఉత్సాహం పొందడం ఒక్కటే ఈ దేశంలో పౌరహక్కుల రక్షణోద్యమానికి మార్గం. అటువంటి సంస్థల్లో ప్రముఖమైనదీ ప్రధానమైందీ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' (Amensty International). పదిహేనేళ్ల క్రితం లండన్లో ప్రారంభించబడిన ఈ సంస్థకు ఇప్పుడు 133 దేశాల్లో సభ్యులున్నారు. ఎక్కడ మానవతా హక్కులకు భంగం వాటిల్లుతుందో, ఎక్కడ నిర్హేతుకంగా నిరాధారంగా నిర్బంధాలు, జైళ్ళలో తొక్కడాలు జరుగుతాయో, ఎక్కడ పోలీసు కర్కశత్వాలు విజృంభించి ముద్దాయిలను చిత్రహింసల పాల్జేయడం జరుగుతుందో, అక్కడ ఈ సంస్థ తన గొంతు విప్పుతుంది; 'ఇది అన్యాయం, అమానుషత్వం' అని ఎలుగెత్తి నిర్భీతంగా ఖండిస్తుంది; మానవహక్కులకు భంగం కల్గించడం అటవికం, అనాగరికం అని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తుంది. విచారణలేకుండా, ఆరోపణలులేకుండా, చట్టాని

—తరువాయి 7వ పేజీలో

మాటకచేరి



బాష్పాంజలులు

ఆప్తుడు, శ్రేయోభిలాషి, దయార్ద్రహృదయుడు,
పేదలపాలిటి పెన్నిధి

శ్రీ తాతా చినసుబ్రహ్మణ్యం గారి

అకాలమరణానికి ప్రగాఢసంతాపం ప్రకటిస్తూ,

ఆ నిరాడంబరునికి, వదాన్యశేఖరునికి,
కర్పూరనిరాజనం సమర్పిస్తున్నాను.

ఆయన ఆత్మకు శాంతికల్గుగాక

— ఇట్లు —

కె. సత్యనారాయణబాబు
మోహనా ఎంటర్ ప్రయిజస్,
నెల్లటూరు (గూడూరు తాలూకా)
నెల్లూరు జిల్లా

వాయిదాలు!

పంచాయతీ ఎన్నికలు మళ్ళీ వాయిదా పడినట్లు, శాసనసభలో మంత్రిగారి ప్రకటనవల్ల బోధపడుతున్నది. పంచాయతీ చట్టానికి సవరణలను శాసనసభ జూన్ సమావేశంలో ప్రవేశపెడతారట; ఆ తర్వాత ఎన్నికలు జరుపుతారట. అంటే ఈసారి జూలైలోకూడా ఎన్నికలు ఉండవేమోననిపిస్తున్నది.

ఎన్నికలుకాని, మరొకటికాని వాయిదా వేయడమనేది ప్రభుత్వ విధానాల్లో ప్రధానభాగమైపోయింది. పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, మంత్రులుమారినా, ముఖ్యమంత్రులు మారినా ఈ వాయిదాల అలవాటుమాత్రం కొనసాగుతూనే వుంది! వెనకటిరోజుల్లో ప్రభుత్వం ఒకటో రెండో అంటూ పంచాయతీ ఎన్నికలు ఐదారేళ్లు వాయిదావేసి గద్దె దిగి పోయింది. చెన్నారెడ్డి ముఖ్యమంత్రి కాగానే జూలైలో పంచాయతీ ఎన్నికలు జరిపేస్తామని ప్రకటించారు. కాని, జూలై కాదుగదా, ఆగస్టు 1978 లో జరప గలరా అనే అనుమానం కలుగుతున్నది.

ఇప్పటి వాయిదాకుకూడా కారణం చట్టానికి సవరణలు. చట్టాన్ని చేయడానికి, దాన్ని సవరించడానికి వున్న శ్రద్ధ సరిపోతే, ఇక ఎన్నికలు జరిపే దెప్పుడు? రెడ్డిగారే మొదలుపెట్టారు. ఒక్కొక్క ముఖ్యమంత్రి మారి నప్పుడల్లా చట్టాలు మారుతుంటే, ఇక ఎన్నికలు జరపడానికి అవకాశమెక్కడ? వెంగళరావుగారు పంచాయతీరాజ్య సమస్యలు స్వయంగా తెలిసిన, పరిశీలన లోను ఉన్నా తెలిసినా రు ఆ స్తుల ముఖ్యమంత్రి రాష్ట్ర చెన్నా రెడ్డి ఒక వ్యక్తి పంచాయతీరాజ్య మంత్రిత్వ శాఖను నిర్వహించినవారు. పంచాయతీ చట్టాల మార్పులకి, ఎడతెగని సవరణలకు దీని అసలు ధ్యేయం కారణమా అని పిస్తుంది. మంత్రి మారి నప్పుడు ఒక విధానం మారినట్లు, పంచాయతీ రాజ్యంకూడా మంత్రుల స్వంత అభిప్రాయాలనుబట్టి మారుతున్నది. అందువల్లనే ఒకటానికి పడిదాగులేదు.

పంచాయతీలకు 1970 లో ఎన్నికలు జరిగాయి వాటి కాలపరిమితి అయిపోయి నప్పటినుండి పొడిగింపులో ఎప్పటి కప్పుడు ప్రాణం పోసుకుంటూ, పాత వారే కొనసాగుతున్నారు. పంచాయతీలైతే కొనసాగుతున్నాయి కాని; సమితులు, పరిషత్తులుమాత్రం గడువు తీరిన వెంటనే అధికారుల స్వాధీనం చేయబడ్డాయి. సమితులు, పరిషత్తులు లేకుండా పంచాయతీలు కొనసాగడం వల్ల దండగ. ఏ అభివృద్ధి కార్యమూ లేనట్లు ప్రతి గ్రామ ప్రజలకు సేవ చేయడం కోసం నిధులు ... ఎన్నికలు జరపకుండా వాయిదా వేయడమంటే, ప్రజాస్వామ్యం అవుతుంది. అనుకున్నట్లు జూలైలో ఎన్నికలు జరప కండి, ఇందిరాకాంగ్రెస్ ప్రభుత్వం ... పెద్ద పొర పాటే విషయం గమనించాలి!

పంచాయతీలలో ... ఎన్నికలేవు. సహకార సంస్థలన్నీ కూడా నామినేటెడ్ సభ్యుల చేతుల్లో వున్నాయి; లేదు అధికారులే అదితీ చాటుతున్నాయి. అంటే ప్రజలకు ప్రజాసంస్థలకు సంబంధమే లేకుండా పోయిందన్నమాట అధికారంలో వున్న వారు అన్ని సంస్థలను తమగుప్పిటలో పెట్టుకోవడానికి, తమ అభిమానులకు అధికారులకు పదవులు పంచిపెట్టడానికి తప్ప, ప్రజాసంస్థలకు ఎన్నికలు జరప డం ద్వారా, వాయిదా వేసే సూ పోవడంలో అర్థమేమిటో.

జనవాణి

పంచాయతీలకుగాని, సహకారసంస్థలకుగాని, మునిసిపాలిటీలకుగాని వాయిదావేయకుండా జూన్‌లో ఎన్నికలు జరపడం అవసరం. శాసనసభలో వలెనే, తమకు ఇంకా సన్నిహితమైన ఈ సంస్థలలోకూడా తమ గాణిం ప్రతి ఫలించేందుకు అవకాశం సామాన్య ప్రజలకు కల్పించడం ప్రభుత్వ ధర్మం.

దేశంలో సోషలిస్టు ఉద్యమం వెన్నెముక కోల్పోయింది!

మనదేశ రాజకీయ సాంఘిక పరిస్థితు లను దృష్టిలోపెట్టుకొని కొందరు తీవ్రంగా పరిశీలిస్తే, దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం ఒకటిరావలసిన అగత్యం స్పష్టమవుతుంది. ఆ అవసరాన్ని గుర్తించిన కొందరు రాజకీయ జ్ఞులు పదేపదే ఆ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐరా ఆ దొర కలగనే కుగిలి పోయి ది పైగా వామపక్షాల్లోనే విభేదాలు రావడం, చీలికలు పేలికలైపోవడం జరిగింది. తత్ఫలితంగా దేశంలో వామపక్ష ఉద్యమం నిరుగారిపోవడమేగాక, నకిలీ వామపక్షాలు తయారై అధికారంలోకి వచ్చాయి; సోషలిజం చెట్టుపేరు చెప్పి కొని కాయలమ్ముకొన్నాయి. కడకు ఈ దేశంలో సోషలిజమన్నది ఒక ఉద్య మంగా విఫలమై. ఒక నినాదంగా మిగిలి పోయింది; అధికారం చేజిక్కించుకొనేందుకు కొంత కాలం మంత్రంగా ఉపయోగపడింది.

చిన్నాభిన్నమైపోయిన వామపక్ష వాదులు కడకు తమ వ్యక్తిత్వాలను సొంత గౌరవాలనుసైతం పోగొట్టుకొని, 'స్టేటస్ కో'వాదులకు- మరొకవిధంగా చెప్పాలంటే పచ్చి అభివృద్ధినిరోధకులకు- తోక లుగా తయారుకావడం ఈ దేశ రాజకీయ రంగంలో జరిగిన పెద్దవిషాదం. సోషలిస్టు ఉద్యమాన్ని రూపొందించినవారు సోష లిస్టు వైరులతో చేతులు కలిపారు; కమ్యూ నిస్టు ఆశయాలకు బద్ధులైన కొందరు కమ్యూ నిస్టు వ్యతిరేకులకు వత్తాసుపాడారు. సి.పి. ఐ. ఒకప్పుడు కాంగ్రెసుకు వకాల్తాతీసు కొంటే, ... దన్నాదారులు ... ఈ దేశంలో వామపక్షఉద్యమం వెన్నెముక కోల్పో యింది.

జనవాణి

జనతాలో భాగస్వాములైన సోష లిస్టులుకూడా తమ కర్తవ్యాన్ని వదిలిపెట్టే శారు. ఒకనాటి సోషలిస్టులు, ఒక వర్గానికి చెందినవారు జనతాపార్టీలో చేరారు. ఆ తరువాత ... సోష లిస్టు ఉద్యమాలను, ఆశయాలను వదిలేసి జనతాపార్టీలో కలిసిపోయారు సోష లిస్టు గమ్యానికి దూరంకావడానికి వారు తయారవుతున్నారా అని పిస్తుంది.

ఎప్పుడైతే ఇట్లా దేశంలో సోషలిస్టు ఉద్యమం బలహీనమైపోయిందో, అప్పుడు అదేఅదనుగా నకిలీసోషలిస్టులు బలపడ్డారు. వారు సులభంగా ప్రజలను నమ్మించ గలరు; మోసగించగలరు.

ఈ విపత్తునుండి దేశరాజకీయాలు బయటపడే మార్గంలేదా? రాజకీయాల్లో నవయువదన అంతమయ్యే అవకాశంలేదా? వామపక్ష మేధావులు ఆలోచించాల్సిన విషయం ఇది.

—ఒక పాతసోషలిస్టు

*

నిర్బంధ డిపాజిట్లు- అక్రమ వసూళ్ళు

ఈమధ్య పూర్తి కంపల్సరీ డిపాజిట్లు ఇచ్చేస్తామని మన జి. వ. హైస్కూళ్ళ తాపున ఒకబృందం బయల్దేరి, ఉపాధ్యాయులవద్ద తలా రూపాయచొప్పున 2000 రూపాయలు వసూలుచేసి, అంతటితో కార్యక్రమం పూర్తయిందనుకొని తన కార్య కలాపాలు నిలిపివేసింది. ఐరా ఉపాధ్యాయులవద్దన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రయత్నించింది; ఎం. ఎల్. సి. శ్రీ ఎం. మాధవరావు హైదరాబాదు వెళ్ళి, సి. డి. ముత్తాలను ద్యాప్తి చేసి ... పైన పేర్కొన్న బృందం ఈ అవకాశాన్ని ఉప యోగించుకొని, అది తమ కృషివలితమే నని అన్నిస్కూళ్ళకు తలా ఒక కార్డు ముక్క వ్రాసేసింది. ఉపాధ్యాయులు ఇప్పటికే దీంవిషయం తెలుసుకొని ... వంటి అక్రమ వసూళ్ళకు తావివ్వరని ఆశిస్తాము.

కోట —కె. ఆదిశేషారెడ్డి
అధ్యక్షుడు
ఆం. ప్ర. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్
కోటసమితిశాఖ

*

చాలాకాలంగా టీచర్లు సి. డి కోసం ఎదురుచూస్తుండినారు. ఎం. ఎల్. సి. మాధవరావుగారు దీం విషయమై పలు మార్లు హైదరాబాదువెళ్ళి పనిపూర్తిచేసు కొని, ఆ విషయమై ఆదుర్దాపడుతుండిన ఉపాధ్యాయులకు తెలియ జేశారు. కానీ

—కొరవ 7 వ పేజీలో

వేసవి వేడి తగ్గించటానికి.
చల్లని గాలికి—

కూల్ హోం

(సీలింగ్ పంకాలు)

| బా | బు | ఎ | ల | క్ట్రా | ని | క్స్ |

ఫోన్ : 1212

కావుడిధి - నెల్లూరు

Auction Notice

The Nellore District Co-operative Marketing Society Limited. No. V. 516.

Stonehousepet, Nellore-2

STANDARD 20 DIESEL VAN
1976 MODEL FOR SALE

The Standard 20 Van (20 H. P. with 12 seating capacity) A P N 032 belonging to the Nellore Dist. Co-operative Marketing Society Ltd., Nellore is in good running condition, will be sold in public auction in the Head Office of the society at Stonehousepet Nellore on 15-4-1978 at 3-00 p. m. by the Nellore District Cooperative Marketing Society. The terms and conditions of sale can be obtained from the Business Manager of the society on written requisition during working hours of the society on any working day.

A. P. R. RAJU,
Business Manager

Andhra Pradesh State Electricity Board
"Operation Circle : NELLORE"

Tender Notice

Sealed Tenders are invited from the registered contractors for the work "UNLOADING OF COAL FROM RAILWAY WAGONS at 30 MW Nellore Thermal Station, Padugupadu Kovur Taluk, Nellore District" in the prescribed Tender forms, so as to reach this office before 12-00 Noon on dated 15-4-78. Each tenderer has to pay an amount of Rs. 2500/- towards E M D

The Form of contract is K2 and the approximate value of work is Rs 1,50,000-00.

The prescribed tender specification can be had from the Office of the Superintending Engineer/Operation Circle/A. P. S. E. B./Nellore on payment of Rs. 5-20 being the cost of the tender specification in the form of Demand Draft drawn on State Bank of India/Nellore in favour of Chief Accountant/Expenditure Operation Circle/A P S E Board/Nellore on any day during Office working hours from 3-4-78 to 14-4-78. Telegrapeic Quotations will not be accepted.

Superintending Engineer,
(Operation) : NELLORE

Telephones : 398 & 718
Telegrams : "OPERATION"

వెర్రికంకిరాని సంకర సజ్జ రకాలు

గత కొద్ది సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో సజ్జ సాగు ముఖ్యంగా హైబ్రిడ్ రకాల సాగు విస్తారంగా జరుగుతున్నది. ఖరీఫ్‌లో వేల ఎకరాలు, రబీలో వదివేల ఎకరాలు సాగుచేయబడుతున్నది. వివరములై సాగుచేయబడుతున్నాయి. వాటిని గూర్చి దిగువ వివరిస్తున్నాను-

పి. జె. 104

ఇది హెచ్. బి. రకమునకు చెందినది. హెచ్. బి. 3 లోని మగసజ్జ రకము అగు

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు

హెచ్. బి. 3, 4 రకాలు ఒకప్పుడు మన జిల్లాలో పేరుపొందాయి. కాని వెర్రికంకి తెగులు రోగము ఎక్కువగా వచ్చినందున సజ్జ సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోయింది. కాని ఇప్పుడు వెర్రికంకి తెగులును తట్టుకునే కొన్ని సజ్జ రకాలు 128ఎ ను తీసివేసి 5141ఎ రకమును జె. 104 రకముతో అన్వయించి తయారు చేసిన రకము. ఇందు ఏదీ కి వెర్రితలరాదు. మిగత అన్ని విషయములలో హెచ్ బి-3 రకమును పోలియుండును. 190 సెం. మీ. ఎత్తు పెరగును. పడిపోదు. నీరు కొద్దిగా తగ్గినను తట్టుకొనగలదు. ఇది 85 నుండి 90 రోజులలో కోతకువచ్చును. కంకి 10 నుండి 20 సెం. మీ. పొడవుండును. ఎకరమునకు 1,000 కిలోలనుండి 1,200 కిలోలవరకు దిగుబడినిచ్చును. విత్తనము ప్రతిసంవత్సరము కొనవలయును.

బి. కె. 560

ఈరకము హె. బి 4 రకమునుపోలి యుండును. బి 23ఎ అను మగరకము హెచ్. బి. 4 లో వున్నది. దీనిని తీసివేసి 5141ఎ అను క్రొత్త మగరకమును కె 560-230 అను ఆడ సజ్జ రకమును సమన్వయించి తయారుచేసినరకము. ఈరకము దీనికి వెర్రితలరాదు. దీనిని వర్షాధారపు పంటగాను, నీటిపారుదల పంటగాను సాగుచేయవచ్చును. 210 సెం. మీ. ఎత్తు వరకు పెరగును. 80 నుండి 85 రోజులలో కోతకువచ్చును. 25 నుండి 27 సెం. మీ. పొడవుగల కంకియుండును. నీరు సమృద్ధిగాయున్నచో మంచి దిగుబడినిచ్చును. ఎకరమునకు 1,200 నుండి 1,500 కిలోల దిగుబడినిచ్చును. విత్తనము ప్రతిసంవత్సరము కొనవలయును.

బిహెచ్. బి 10

డుల్ 111 ఏ మరియు డుల్ 1225 అను రకముల సమన్వయించి తయారు చేసినరకము. నీటిపారుదల క్రిందను, వర్షాధారపు పంటగాను సాగుచేయవచ్చును. వెర్రితలకు తట్టుకొనగలదు. 90 నుండి 95 రోజులలో కోతకువచ్చును. హెచ్ బి 3 రకముకన్న ఎక్కువ దిగుబడి నిచ్చును గింజ కొద్దిగా ముతకరకము.

ఈ మూడురకములు చెలామణిలో వున్నవి. ఇంతేగాక యింకా హెచ్. బి 5 అనురకమునుకూడ వేయుచున్నారు ఇది 5071ఎ మరియు కె 559-85 అను రకముల సమన్వయించి తయారుచేసిన రకము. 85 రోజులలో కోతకువచ్చును. దిగుబడికూడ బాగానేవచ్చును. ఇది వెర్రితలకు పూర్తిగా తట్టుకొనలేదు కాబట్టి తీసివేయుట మంచిది. ఇంతేకాక కంపోజిటు రకములను వేయుచున్నారు. ఇవికూడ 80 నుండి 90 రోజులలో కోతకువచ్చును. విత్తనము ఎక్కువ వుపయోగించి దగ్గర దగ్గర వేసిన ఎక్కువ దిగుబడినిచ్చును. ఈరకములు వెర్రితలకు తట్టుకోలేవు. రైతు దగ్గర విత్తనమునే రెండు లేక మూడు సంవత్సరములవరకు వాడవచ్చును. ఇపుడు క్రొత్తగా వచ్చుచున్న రకములలో బి. డి. 111, పి. జె 104 అను రకములనుకూడ అచ్చటచ్చట వేయుచున్నారు. ఇవి 85 నుండి 95 రోజులలో కోతకువచ్చును. వెర్రికంకిరాదు. దిగుబడికూడ బాగుగ వచ్చుచున్నది. విత్తనము ప్రతిసంవత్సరము కొనవలయును.


సాగు వివరాలు

రబి కాలములో ఫిబ్రవరి మార్చి తరువాత ఏప్రిల్ నుండి జూన్ వరకు కూడ నీటిపారుదల క్రింద వేయవచ్చును (ఎడగారు పైరు). (ఖరీఫ్ కాలములో) వర్షాధారపు పంటగా జూలైలో సాగు చేయదగును. ఇసుక వరుస నేలలు, ఎర్రనేలలు ఈ సాగుకు ప్రశస్తము. నీరు ఇంకిపోవతము అవసరము.

ఎకరము నాటుటకు 1½ కిలోల విత్తనము కావలెను. 1½ కిలోల విత్తనమును

—8 వ పేజీలో

Vijey



'విజె' స్టీల్ బీరువాలు

స్టీల్ ఫర్నిచర్

నాణ్యతకు

మన్నికకు

దృఢత్వానికి

ప్రసిద్ధిగాంచినవి

రకరకములైన డిజైన్లలో, ఆకర్షణీయమైన రంగులలో, మంచి క్వాలిటి ముడిసరుకు (CR Sheets, BRW Pipes) తో క్వాలిటి మెషినరీపై అనుభవజ్ఞులైన పనివారలచే తయారు చేయబడుచున్నవి.

మీరు చెల్లించే సొమ్ముకు ఎంతో విలువైనవి-

Vijey

విజయలక్ష్మి ఇండస్ట్రీస్

ఇండస్ట్రియల్ ఎస్టేట్ (ఫోన్ : 1013) నెల్లూరు-4

షోరూమ్

నెం 6, జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్స్

నెల్లూరు-1

ఫోన్ : 1058

పెండ్లిండ్లు

దేవళ్ళ

పాలిటిక్స్‌యందు వుండవలసిన అర్హతలు పుష్కలంగా కలిగిన రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ దేవళ్ళ దశరథరామరెడ్డి (పెదూరు) కుమార్తె సునందను, ఆ గ్రామానికే చెందిన శ్రీ డి. ఆదిశేషారెడ్డి కుమారుడు సోమశేఖరరెడ్డికి 22 తేది టవున్‌హాలులో వివాహం జరిగింది.

అదే వేదికమీద, అదే ముహూర్తాన దశరథరామరెడ్డి సోదరుడు దేవళ్ళ వెంకటకృష్ణారెడ్డి కుమార్తె పద్మజకు, పార్లపల్లి స్వర్గీయ పి. చంద్రశేఖరరెడ్డి కుమారుడు పార్థసారధిరెడ్డికి కూడా వివాహం జరిగింది.

ఉమ ప్రింటర్స్

ఉమప్రింటర్స్ యజమాని సౌమ్యుడు, సంస్కారి శ్రీ బి రంగయ్య – కస్తూరిదేవి విద్యాలయం ఉపాధ్యాయిని శ్రీమతి కుంతీదేవిల తనయుడు సురేష్‌బాబు ఎం.కాం.కు, నెల్లూరు- శ్రీ ఎం. వి. సుబ్బయ్య కుమార్తె సుబ్బలక్ష్మి ఎం. బి., బి ఎస్ కు మార్చి 3 తేది అగ్రసభా భవనంలో వివాహం జరిగింది.

అల్లీపురం పెండ్లి

సౌమ్యుడు, కార్య స్వభావి అల్లీపురం రైతు శ్రీ ఉమ్మారెడ్డి కృష్ణారెడ్డి కుమారుడు రామమోహనరెడ్డి; కావలి, కె. వి. తుమ్మూరు సుందరరామరెడ్డి కుమార్తె సుభాషిణికి 22 తేది విజయమహల్‌లో వివాహం జరిగింది.

గుండాల

వడిదుడుకులులేని స్నేహశీలి, పదివన్నెండు వందలమంది బాలబాలికలు గలిగిన ప్రాథమికోన్నత పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యా వినోదకుడు, బాగారు వెండి వగల వ్యాపార రంగంలో గౌరవపాత్రుడు, మాజీ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ గుండాల సుబ్బారెడ్డి అనే బుజ్జిరెడ్డి కుమారుడు శ్యాంప్రసాద రెడ్డికి; శ్రీ బండారు శ్రీనివాసులురెడ్డి పెద్ద పుత్రిక శైలజకు 19 తేది టవున్‌హాలులో అపారానంద సందోహంతో వివాహం జరిగింది.

అప్పుడే నరసింహపురం, సుపరిచితులైన బస్ ఓనరు శ్రీ వేమిరెడ్డి సుందరరామరెడ్డి కుమారుడు ఆనందరెడ్డికి శ్రీ కాళ్ళపాక వెంకటసుబ్బారెడ్డి కుమార్తె ఉషారాణితో పాణిగ్రహణం జరిగింది.

విద్యానగర్

ఎన్. బి. కె. ఆర్. కాలేజి లెక్చరరు శ్రీ మోహన్‌కుమార్ వర్మ ఎం. ఎస్‌సి., ఎం. ఫిల్. 5 తేదీ బీరాలలో రూప్యలక్ష్మిని పరిణయ మాడాడు.

అల్లూరు అల్లంపాటి

ఆ బిపేట అల్లూరు అయినా, మృదుస్వభావి సంస్కారి, మాజీ చిత్ర నిర్మాత ప్రవర్తకుడు, అల్లూరువాసి శ్రీ అల్లంపాటి రామరెడ్డి తనయ మాలతి బి. ఎస్‌సి, చిత్తూరు జిల్లా కలికిరి శ్రీ ఎన్. కృష్ణారెడ్డి కుమారుడు, ఇంజనీరింగు పట్టభద్రుడు సురేష్ వివాహం 12 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వైభవంగా జరిగింది.

సంపదే కాకుండా, చదువు సంస్కారముగల సంబంధాలు అభిలషించేవారు చిత్తూరుకు పోతున్నట్లున్నారు!

చిత్తూరు పెండ్లి

చదువు, కనుముగం కలిగలిగినకవి రచయిత అగ్నిలిస్తు రైతురక్షపాలి, రమణమహర్షి శిష్యుడు శ్రీ కె సదా శివ కుమార్తె నిర్మలకు; కారదారివారి అల్లుడుగిన తాండవాడ, శ్రీ ఎం. కృష్ణయ్య కుమారుడు కు ఎం యువ్ని, 11 తేది చిత్తూరు శివసమాజభవనంలో కళ్యాణం జరిగాను.

ఒంగోలు వివాహం

పాత నెల్లూరీయుడు, కొత్తప్రకాశం జిల్లావాసి, ఒంగోలు అడ్వొకేటు, మా మిత్రుడు శ్రీ ఎస్ ఎం గౌస్ కుమార్తె నశీంబేగం (బి.ఎస్ సి.)కు; రాజంపేట స్టేట్ బ్యాంక్ వ్యవసాయాభివృద్ధి శాఖలో టెక్నికల్ ఆఫీసరుగా పనిచేస్తున్న కంభం యువకుడు సయ్యద్ యూసఫ్‌బాషా ఎం.ఎస్ సి. (అగ్రి)కు 5 తేది ఒంగోలు ధారావారి గార్డెన్స్‌లో వివాహంజరిగింది.

సన్నపురెడ్డి

ఐశ్వర్యపు రోజులలోకూడా సామాన్యంగా వుండిన రాజకీయ వేదాంతి, విలువైన మిత్రుడు శ్రీ సన్నపురెడ్డి చంద్రశేఖరరెడ్డి (కోవూరు) తన కుమార్తెకు, కమా

—8 వ పేజీలో

వినికిడి సమస్యా



మీ చెవులకు తగినవిధంగా అధునాతనమైన

ఆర్ఫి-ఒటికాన్ ట్రాన్సిస్టరైజ్డు

హియరింగ్ ఎయిడ్లు యివ్వబడును,

ఉచిత సంహాలకు, ఉచిత ప్రదర్శనకు దయచేసి మా డాక్టరు మరియు హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంటును సంప్రతించండి వివిధరకములైన హియరింగ్ ఎయిడ్లు వున్నవి. హియరింగ్ ఎయిడ్లు కొనేవారికి మాత్రమే ఆడియోమీటరు టెస్టు ఉచితం. అతనిద్వారానే మీ ఆర్డర్లను బుక్ చేయండి

సంప్రతించు వేళలు : ఉ. 9 గంటల నుండి మ. 1 గంట వరకు

సా. 2 గంటల నుండి 6 గంటల వరకు

ఆదివారం రోజున : ఉ. 9 నుండి మ. 1 గంట వరకు

నెల్లూరు- రామన విహార్, ట్రంక్ రోడ్డు ఏప్రిల్ 5, 6 తేదులలో

HEARING AID CENTRE

13/5, Sivagnanam Road, Pondy Bazaar

T. NAGAR, MADRAS - 600 017 Phone 440575

H. O: BOMBAY - 400025. P. O. Box No. 9122

కాకులను కొట్టి గ్రద్దలకు...

ఇళ్లులేని పేదలు వేలాదిమంది వుండగా ఆశ్రమానికి ఐదెకరాలు భూదానం?

పదేళ్ళకుముందు దర్గామిట్ట ఒక చిట్టి దవి పెద్దాస్పత్రి భవనానికి శంకుస్థాపన జరిగినప్పుడుకాని, దాని నిర్మాణం పూర్తి అయిన తర్వాతకాని ఆ ప్రదేశంలో దొక్క తే భవనం; చుట్టూ ఇళ్ళులేవు. జన సంచారమూలేదు. అటువంటి దర్గామిట్ట నేడు ఒకటిన్నర అయిపోయింది. నెల్లూరు నగరం పెరుగుదలంతా అటివైపే జరుగుతున్నది. సింహపురి ఈనాడు దక్షిణంగా, అంటే దర్గామిట్టవైపు, బస్ స్టాండ్ కు విస్తరించింది. నెల్లూరు—బుచ్చి నెల్లూరు కలిసిపోవడానికి ఇంకెంతో కాలం పట్టేటట్టులేదు.

పెరుగుదలైతే శరవేగంతో జరిగిపోతున్నది కాని, ఆ పెరుగుదల క్రమబద్ధంగా లేదు. అంటే ఆధునిక పద్ధతులలో జరగడంలేదు. అంటే టవున్ ప్లానింగ్ నిబంధనలు అమలు జరగలేదన్నమాట. ఇదే క్రమంగా శంకరరావు, డి. ఆర్. ఒ గా చంద్రమౌళి గారి పాలనాకాలంలో దర్గామిట్ట ప్రాంతాన్ని సర్వే చేయించి, టవున్ ప్లానింగ్ సూత్రాలను అనుసరించి, ప్లాట్లు విభజించి, ఆ తర్వాత పంపకం చేసి వుంటే, ఆ ప్రాంతం ఎంతో సుందరంగా, సౌకర్యవంతంగా వుండివుండేది. టవున్ ప్లానింగ్ నిబంధనలననుసరించి

> **సింహపురి సమస్యలు**

హౌసింగ్ బోర్డువారు అభివృద్ధిపరుస్తున్న కాలనీ చూడండి అది ఎట్లావుందో, దర్గామిట్టలోని ఇతర ప్రదేశాలు యెట్లా వున్నాయో గమనించండి. ఒక పథకం ప్రకారం జరిగినంతే రోడ్లు వెడల్పుగా వుండేవి; స్కూళ్ళు, హాస్పిటల్సు మార్కెట్లు, పార్కులు, సినిమా థియేటర్స్ వగైరాలకు తగిన స్థలాలు కేటాయించు జరిగివుండేవి. సరైన పద్ధతిలో జరగకుండా దిగువగా స్థలాలు పంపకం చేసినందువల్ల, పాతటవున్ లాగే తయారైంది, ఆధునికంగా వుండవలసిన దర్గామిట్ట ప్రాంతం! ఈ విషయాన్ని మేము ఇంతకాలంగా చెప్తున్నప్పుడే వ్రాశాము; కానీ వారూ దాన్ని పట్టించుకోలేదు; తర్వాత వచ్చినవారూ ఆ అవసరాన్ని గుర్తించలేదు!

అక్కడ ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వడంలో కూడా ఒక సూత్రము, పద్ధతి అనుసరించబడలేదు. తమచేతిలో పరిపాలన వుండడమే కావలసినంతవరకు, మందిని వ్యతిరేకులు, ముఖ్యంగా సినిమా వారు కొందరు పంచుకున్నారు. ముప్పయ్ మూడు అంకణాలకు బదులు అరవై అంకణాలు తీసుకున్నారు. చోట్లు ఇళ్ళు వుండేవారుకూడా తీసుకున్నారు. నెల్లూరు టవున్ కుకాని, జిల్లాకుకాని చెందని గజిటెడ్ ఆఫీసర్లు సైతం వాయినాలు పుచ్చుకున్నారు. చోట్లు తీసుకొని పదేళ్ళయినా,

—తరువాత 10 వ పేజీలో

పకడ్బందీగా జరిగిన మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర మహాసభలు

ఎర్రతోరణాలు... ఎర్రతోరణాలు... ఎర్రనినాదాలు... ఎర్రబోర్డులు. అంతా ఎర్రనే!

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ 13వ రాష్ట్రమహాసభలు 23తేదీ నుండి 26 దాకా నెల్లూర్లో ఎర్రగాజరిగాయి. దర్గామిట్టమైదానాన్ని 'ఎ. కె. గోపాలన్ నగర్'గా తీర్చిదిద్దారు. మహాసభల కోసం రూపొందించిన విశాలమైన సభాస్థలం, ప్రతినిధులకు విశ్రాంతిగృహాలు, భోజనశాలలు, కార్యాలయాలు, మరుగుదొడ్లు, స్నానాలగదులు... సకల సౌకర్యాలూ సంపూర్ణంగా అమర్చారు. ముందొక మృతవీరుల స్మృతిచిహ్నం, ఒక చిన్న ఎగ్జిబిషన్ వగైరాలు ఏర్పాటు. 'ఎప్పుడెన్నికలయ్యాయో' అను కొంటుంది కాంగ్రెసుబుద్ధి... వేలూరా దిక్కు వచ్చిందల... అయ్యాయి. అంతా జావాలకోసే... పల్లెల్లో అధికారాలు మోసుకొచ్చి... చాలాసార్లు కాంగ్రెసు స్వాముల్ని, అనర్హులవుతున్నారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య 23 తేదీ ఉదయం అరుణ పతాకం ఎగరేయడంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. అన్ని జిల్లాల నుండి 347 మంది ప్రతినిధులు, 14 మంది పరిశీలకులు హాజరయ్యారు. శ్రీ మాకినేని బసవపున్నయ్య మహాసభలను ప్రారంభిస్తూ, ఇటీవ... ది...

—తరువాత 10 వ పేజీలో

జిల్లావార్తలు

సూళ్లూరుపేట స్వాహా?

సూళ్ళూరుపేట సమితికి సంబంధించి పెద్దఆరోపణలతో ఒక ఫిర్యాదువచ్చింది. సహకారసంయుక్త వ్యవసాయసంఘాలకు ప్రభుత్వం ఇచ్చినడబ్బుస్వాహా అయిపోయినట్టు, అధికారులే దుర్వినియోగం చేస్తున్నట్టు ఆ ఆరోపణ.

సూళ్ళూరుపేట సమితిలో దాదాపు ఇరవై సహకారసంయుక్త వ్యవసాయ సంఘాలున్నాయట; వాటికి ప్రభుత్వం షెడ్యూల్డుకులాల 9 లక్షల రూపాయలు మంజూరు చేసిందట. అందులో సగం సన్నకారు రైతు అభివృద్ధి సంస్థద్వారా సబ్సిడీగాను, మిగతాసగం వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, ఎస్.సి.బి.సి. కార్పొరేషన్ వగైరా సంస్థలను ద్వారా రుణంగాను ఇచ్చారు. అందులో శిక్షణకు కేటాయించబడిన మొత్తంలో ప్రతిసంఘంనుంచి కొన్నివేల రూపాయలు ముందుగా సమితి అధికారులు డ్రా చెయ్యడం, భూముల మరమ్మతు సామాగ్రికిగా ఖర్చుచేసి, మిగతామొత్తం వాటాపీకిచ్చినట్టు చేసుకోవడం జరిగాయని ఫిర్యాదు. కొన్ని సంఘాల్లో దాదాపు సంవత్సరం క్రితం డ్రా చేసిన మొత్తాలకు ఈనాటివరకూ సరైన లెక్కలు లేవట.

గొర్రెల కొనుగోలుకు, ఇళ్ళు కట్టుకోడానికి బలహీనవర్గాలవారికి ఈ సహకార వ్యవసాయ సంఘాలద్వారా మంజూరు చేసినడబ్బుకూడా గుటకాయస్వాహా అయినట్టు చెప్తున్నారు. ఎవరో ఒకరి పేర, గొర్రెలు కొన్నట్టు రికార్డు సృష్టించి, గోల్మాల్ చేశారట; గొర్రెలు అమ్మినాకని పేర్కొన్నవారిలో చాలా మందికి అసలు గొర్రెలేలేవని; షెడ్డుల పేర, మందుల ఖర్చులని చెప్పి సమితి అధికారులు డబ్బు కాజేశారని ఫిర్యాదు.


ఇట్లా దుర్వినియోగమైన ప్రజాసొమ్ము లక్షరూపాయలకుపైగా ఉంటుందట. అవిగాక, ఇంకా మరికొన్ని ఆరోపణలుకూడా ఉన్నాయి— సూళ్ళూరుపేట సమితిమీద. ఒకగ్రామంలో చేనేత కార్మికులకు ఇళ్ళు కట్టుకోడానికిగ్గా ప్రభుత్వంయిచ్చిన డబ్బులో రు 5100 లు డ్రా చేసి, నివాసయోగ్యం కాని పిచ్చుకగూళ్ళు సమితి అధికారులే కట్టించారని; వాటిలో చేరడానికి చేనేత కార్మికులు నిరాకరించారని; అవి నిరుపయోగమైపోయాయని ఆరోపణ.

ఇటువంటి ఆరోపణలే మరికొన్ని చేయబడ్డాయి. వీటి నిజానిజాలెంతన్నది కలెక్టరు లోతుగా విచారించాలి. అసలు ఒక్క సూళ్ళూరుపేటే కాదు; జిల్లాలోని చాలా సహకార వ్యవసాయసంఘాల్లో ఇటువంటి గందరగోళాలు, గోల్మాల్లు ఉన్నట్లు వింటున్నాం. విచారణ జరిపించడం అవసరం. దరఖాస్తుగే అయితే ఈపాటికి దీనిదొరకకుండా చేసిపారేసు దేవాడు!

గూడూరు అర్బన్ బ్యాంకు ఎన్నిక

గూడూరు కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు 26 తేదీ జరిగాయి.

—తరువాత 7 వ పేజీలో



శ్రీమతి వేల్పుల సుబ్బమ్మ
లక్ష్మీపురం — నెల్లూరు.

23.3.78 తేది గురువారం మధ్యాహ్నం 3 15 గం.
నెల్లూరులో స్వర్గస్తులైనారు
వారి

కర్మక్రతువులు

తే 6—4—1978 ది గురువారం నెల్లూరు, స్టోన్‌హౌస్ పేట లక్ష్మీపురంలో మా స్వగృహమున జరుగును.

ఇట్లు,
ఏ వెంకయ్య —భర్త
ఇస్సు ఓనరు
కుమారులు, కుమార్తెలు, అల్లుడు, కోడలు.

గ్రామపంచాయతీ కార్యాలయం, తాళ్ళాయపాడు.
సూళ్ళూరుపేట తాలూకా — నెల్లూరు జిల్లా

టెండరు నోటీసు

తాళ్ళాయపాడు గ్రామపంచాయితీయందు ఈ క్రింది పనులు నిర్వహించుటకుగాను సీలుటెండర్లు పంచాయితీ సర్పంచ్ గారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని తే 6—4—1978 ది గురువారం సాయంత్రము 4 గంటలకు స్వీకరించబడును. టెండరుదార్లు సదరు పనులను ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి రశీదు టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

నెం	పని పేరు	ఎస్టిమేటుమొత్తం	ధరావత్తు
1)	తాళ్ళాయపాడుగ్రామ పలింద్రమిట్ట గిరిజన పాళెమునకు త్రాగుడు మంచినీటి బావికి హంసపాది, బొడ్డు, దిండ్లుకట్టి గిలకలు వేయించుట -	రూ. 1600	రూ. 80
2)	తాళ్ళాయపాడు వడ్డిపాళెం త్రాగుడు మంచి నీటి బావికి హంసపాది, బొడ్డు, దిండ్లు కట్టి గిలకలు వేయించుట-	రూ. 1600	రూ. 80
3)	తాళ్ళాయపాడు గ్రామ హరిజనపల్లెకు త్రాగుడు మంచినీటి బావికి హంసపాది బొడ్డు, దిండ్లు కట్టి గిలకలు వేయించుట	రూ. 1600	రూ. 80
4)	తాళ్ళాయపాడుగ్రామ ఆదిఆంధ్ర పల్లెకు త్రాగుడు మంచినీటిబావికి హంసపాది, బొడ్డు, దిండ్లుకట్టి గిలకలు వేయించుట-	రూ. 1600	రూ. 80

కె. నరసింహులుశెట్టి,
సర్పంచ్ — తాళ్ళాయపాడు గ్రామపంచాయతి

శ్రీ రామలింగేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా

విడవలూరులో

8—4—78 తేది ఉగాది రోజున రాత్రి 8 గంటలకు

మద్రాసు సినీ నర్తకీమణుల కాంబినేషనుతో

ప్రఖ్యాత సినీనటి **జయలక్ష్మి** సమర్పించు

వెరైటీ నృత్య ప్రదర్శనములు జరుపబడును.

ఆహ్వానకర్తలు:
రేబాల బలరామరెడ్డి అండ్ బ్రదర్స్
మేరా శ్రీదేవమ్మ అండ్ సన్స్

గుమాస్తా కావలెను

★★★

ఎరువుల షాపులో పనిచేయుటకు అకౌంట్సు తెలిసిన గుమాస్తా కావలెను. అర్హతనుబట్టి జీతం ఇవ్వబడును.

చిట్టమూరు శేషారెడ్డి.

విడవలూరు-కోవూరు తాలూకా.

ఫోన్ నెం 36.

-: అపీలు నోటీసు :-

కందుకూరు సబార్డినేట్ జడ్జికోర్టులో

A. S. 4/1977,

అప్పిలెంటు — వవని హనుమంతరావు

రెస్పాండెంట్లు — సూరం లక్ష్మమ్మ గైరాలు

7వ రెస్పాండెంటు హదవరం సీతాపతి

So/o జగన్నాథయ్య డోర్‌నెం 21. స్టేటుబ్యాంకు కాలని (శ్రీరామనగర్) ఒంగోలు అనువారికి,

ఈ నెంబరున అప్పిలెంటు అపీలుదాఖలు చేసినందువల్ల నీకు ఆక్షేపణలు నిమిత్తం తే 6—4—78 దికి వాయిదా వేయబడి యున్నది. సదరు వాయిదారోజు పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై నీకుగల ఆక్షేపణలు తెల్పుకోవలసినది. లేనియెడల నీవరోక్షమందు తీర్మానించబడును

— వి. యల్. నారాయణ,

అప్పిలెంటు అడ్వకేటు, కందుకూరు.

ఇల్లు అమ్మబడును

హరినాథపురం 3-వ లైను డోర్ నెం. 14/38 రు 40 అంకణముల స్థలములో అయిదు అంకణముల మిద్దె పోర్షను, 2½ అంకణముల వరండా పైన కుంగవేయబడిన ఇల్లు అమ్మబడును.

వివరములకు

నెల్లూరు పిచ్చమ్మ

డోర్ నెం. 14/38 హరనాథపురం

నెల్లూరు.

20శాతం ప్రత్యేక తగ్గింపు

ఉగాదిపండుగ సందర్భమున 16-3-78 నుండి 8-4-78 వరకు ఒక రూపాయకు 20 పైసలు తగ్గింపు ఇవ్వబడును.

మా బెడ్‌షీట్లు, దోమతెరలు, లుంగీలు, పంచెలు ప్రసిద్ధిగాంచినవి.

ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్ర విక్రయశాల

ట్రంకురోడ్డు - నెల్లూరు

వెంకటగిరి డి. ము కోర్టులో

E. P. 54/77 O. S. 16/77

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెంకటగిరి -డి. హో.

Vs

పుగ్గుకాయల పెంచలయ్య వగైరా - జెడిలు

—ప్రకటన—

ఈ క్రింద కనపర్చిన 1-వ జె డి. హక్కు అనుభవ స్వాధీనంలో వున్న స్థిరాస్తిని పై కోర్టులో తే 3-4-1978 ది ఉదయం 11 గంటలకుగాను బహిరంగముగా వేలం వేయబడును. పాడదలచిన వారు పాడుకొనవచ్చును.

—షెడ్యూలు—

నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా, బాలసముద్రం గ్రామంలో 1వ జె డి. కి హక్కు అనుభవ స్వాధీనంలో వున్న ఆస్తి వివరం- ఎస్ నెం 99, యం 2-70 ట్లు డ్రై ల్యాండ్, డి.హో. వ్యాల్యూ రు 5000 అప్‌సెట్ వ్యాల్యూ రు 720 లు

—వి. రామదాసు,

అడ్వొకేటు-వెంకటగిరి

నెల్లూరు జిల్లా విశేషాలు

విలేఖరుడు

జనార్ధనరెడ్డి

రివెన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి పర్యటన కార్యక్రమం-

ఏప్రెల్ 2తే. 7 గంటలకు కావలిలో బయలుదేరి మధ్యాహ్నం 1-30 ఒంగోలు; రాత్రి 8 గంటలకు కందుకూరు, రాత్రి మకాం.

3 తేది ఉ. 8 గంటలకు కావలి; రాత్రి మకాం.

4 తేది మధ్యాహ్నంవరకు అల్లూరు నియోజకవర్గం, మ. 2 గంటలకు రామన్నపాళెం, సా 4-30 నెల్లూరు, రాత్రి మకాం

5 తేది మధ్యాహ్నం వరకు నెల్లూరు, మ. 3 గంటలకు గూడూరు ప్రయాణం; రాత్రి గూడూరు-మకాం.

6 తేది ఉ. 9-30 తిప్పవరప్పాడు; మధ్యాహ్నం 3 గంటలకు రాపూరు; రాత్రి మకాం

7 తేది మ. 1 గంటకు నాయుడుపేట ప్రయాణం; సా. 4-30 నెల్లూరు. తర్వాత కార్యక్రమం తెలియజేసినారు.

అదూర్బోట్ల స్టాఫ్ ఎం ఎల్. ఏ. లు ఏర్పాటుచేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కాంగ్రెస్ పట్ల, ముఖ్యంగా జనార్ధనరెడ్డి పట్ల గౌరవవిశ్వాసాలు జనుమడించాయి. జిల్లాలో ఎందరో నాయకులయ్యారు, మంత్రులయ్యారు, పెద్దపెద్ద పదవులందుకున్నారు; కాని ఈ ముప్ఫయ్ ఏళ్ళలో ముస్లింలకు ఒక్క పదవీ ఇవ్వలేదు. 1952లో కావలి నుంచి కాంగ్రెస్‌లో మౌలా సాహెబ్ ఎం.ఎల్.ఏ. అయ్యారు. నెల్లూరులో మహబూబ్ ఖాన్ మునిసిపల్ ఛైర్మన్ చేశారు. అంతే! ఏ జిల్లా నాయకుడూ ఇతగాలం చేయలేకపోయిన, మంత్రి అయిన స్వల్పవ్యవధిలో జనార్ధనరెడ్డి చేయగలిగారనే సంతోషం, సంతృప్తి, గౌరవం ముస్లిములందరిలో ద్యోతకమవుతుంది.

జనార్ధనరెడ్డి రాజకీయ శిల్పాన్ని చూపుతున్నారు. ప్రజాసాన్నిహిత్యంలో, గంభీర వర్తనలో, రాజకీయ చతురతలో జనార్ధనరెడ్డి ఏ. పి. ని తలపింపచేస్తారని పిస్తుంది.

అభినందనలు

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన శ్రీ షేక్ గౌసమొహిద్దీను మనసారా అభినందిస్తున్నాము. ఎన్నడో, ఎదో వస్తుందని వుండిన గౌసమొహిద్దీన్‌కు అదృష్టదేవత అకస్మాత్తుగా పిలిచి వరించింది.

రాజ్యసభ సభ్యత్వానికి గౌస్‌మొహిద్దీన్ అన్నివిధాల అర్హుడు. కాకియువారి కాకపోవచ్చు, కాని వ్యక్తిలందు, మైనారిటీ వర్గానికి చెందినవాడు, ఉత్తముడు, పెద్దమనిషి.

గౌస్ మొహిద్దీను రాజ్యసభ సభ్యుణ్ణి చేయడం జిల్లాలోని ముస్లిములలో ఆనందం

రాష్ట్రపతి బహుమతి

కలిచేడు సీతారామ హైస్కూలు నూవ రింటెండెంటు శ్రీ కె. వి. ఎస్. రామకు



'డిస్టింగ్విష్డ్ సర్వీసు అవార్డ్' అనే రాష్ట్రపతి బహుమతి లభించింది. విద్యారంగంలో ప్రసిద్ధులైనవారికిచ్చే జాతీయ అవార్డు ఇది. శ్రీరామకు తమ అభినందనలు. భాగ్యనగరిలో జరిగిన సభలో దేశంలోని నిపుణులలో శ్రీరామ్ ప్రథమ శేణికి చెందిన వారు మైనారిటీల విషయంలో దేశం మొత్తంమీద ఆయనను చెప్పి మరొకరిని చెప్పాలి. అంతటి మేధావి, అనుభవజ్ఞుడు.

12 తేది ఢిల్లీ దర్బార్‌లో జరిగిన ఒక సమావేశంలో శ్రీరామకు ఈ జాతీయ అవార్డు ఇచ్చారు. జాతీయ స్థాయిలో గుర్తింపు, గౌరవం పొందిన శ్రీరామకు మా అభినందనలు.

కావలి హత్య

కావలి తాలూకా మనుబోలుపాడులో 15 తేది అర్ధరాత్రి జయరామరెడ్డి (40) అనే నిరుపేద హత్యచేయబడ్డాడు. దారుణమైన హత్య- దావగొడ్డ్లి, అలసంతంగా పొట్లో పొడిచి, ఆ రాత్రి రాత్రే శవాన్ని కాల్చిపారేశారట. 18 తేది పోలీస్ రిపోర్టు అయింది, దర్యాప్తు జరుగుతోంది.

ఆ రాత్రి జయరామరెడ్డి తప్పతాగి, చేజర్ల వెంకటసుబ్బారెడ్డి అనే ఆయన వంటింటి తలుపు తెరిచినాడని; అందువల్లనే ఈ హత్యజరిగిందని అనుకొంటున్నారు. వెంకటసుబ్బారెడ్డి, అతని కుమారులు రమణారెడ్డి, కృష్ణారెడ్డిలను అనుమానిస్తున్నారు. వారు పరారయ్యారట.

రిటైర్డు పోలీస్

రిటైర్డ్ పోలీస్ కానిస్టేబిల్సు సమావేశం 7 తేది 11 గంటలకు జిల్లా పోలీస్ ఆఫీసులో జరుగుతుందని, సంఘం ఏర్పాటు, సంక్షేమ కార్యక్రమాలను గూర్చిన చర్చ జరుగుతుందని, ఆసక్తిగలవారు సమావేశంలో పాల్గొనవచ్చునని ఎస్. పి తెలియజేస్తున్నారు.

రక్తదానాలు

వి. ఆర్. కాలేజి జాతీయసేవా పథకానికి చెందిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో 38 సార్లు రక్తదానం చేశారట ప్రత్తినరసింహం, బి. ము శేఖర్ అనే విద్యార్థులు చెరి మూడుసార్లు ఇచ్చారట. 19తేది జరిగినసభలో వారికి బహుమతులిచ్చారు. విద్యార్థుల సేవాతత్పరత ప్రశంసనీయం పోయిన సంవత్సరం ఈ ఎన్.ఎస్.ఎస్. వారే 34సార్లు రక్తదానం చేశారు.

రైతుసదస్సు

నెల్లూరు జిల్లా ఎం. భాస్కరరెడ్డిగారు ఏర్పాటుచేస్తున్న రైతు సమావేశం ఏప్రిల్ 9తేది వ్యవసాయశాఖ డెప్యూటీడైరెక్టరు గారి ఆఫీసులో జరుగుతుంది రైతులు పాల్గొనవలెను.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	850. 0
బి. ఆర్ 20 / 2508		770 0
సన్నాలు		1160 0
జొన్నలు		900 0
రాగులు		950- 0
ఉలవలు	కూము	68-.0
పిల్లిపెసలు	,,	82 00
పచ్చపెసలు	,,	137-00
మినుములు	,,	152-00
మిరపకాయలు (పాతవి)	మణుగు	56-00
,, (కొత్తవి)		70-00
వేరుశనగకాయ	10 కి	22 00

హరికథలకు

వెంటనే వచ్చి సంప్రదించండి.

మీరు సభ్యులందరూ మెచ్చేట్లు హాస్య భావ చిత్ర కథా శిల్పముతో రమ్యముగా చెప్పబడును.

పలుచోట్ల పలువురి మన్ననలు పొందిన హరికథాచక్రవర్తి, హాస్యప్రవీణ, అభినవ కథాకళ్యాణ గానకళా ప్రపూర్ణ

శ్రీ దేగా వెంకటసుబ్బయ్య

భాగవతార్

బి. ఇ. డి. ట్రైనింగ్ కాలేజి దగ్గర సంతపేట, నెల్లూరు.

కనుపించుటలేదు

నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకా మేకనూరు యెరవ్వశెట్టి కండ్రిగ గర్భ సుబ్రహ్మణ్యం వయస్సు 9 సం॥లు తండ్రి వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం నిన్న రూపి చాలాగాలమైనందున మీ అన్న తమ్ముళ్ళు నీ మీద దిగులువలన జబ్బు పడ్డారు. వెంటనే రావాలని కోరిక తెలిపినవారికి బహుమతి ఇవ్వబడును.

—తల్లి, తమ్ముడు

మీకోసం.... అవును.... మీకోసమే....

FITWEL TAILORS

మీ అందాన్ని నిర్ణయించుకొనుటకు మాతో సంప్రదించండి.

(ట్రంకురోడ్డు పూర్ణా క్యాంటీన్ ఎదురుసందులో, హోటల్ నవయుగ మిద్దెమీద

నెల్లూరు సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు .. నెల్లూరు

నోటీసు

శ్రీ ఎమ్. అదెన్న, సూపర్‌వైజరు, నెల్లూరు సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు లిమిటెడ్ - నెల్లూరు గారిపై సదరు బ్యాంకు మేనేజమెంటు వారు తే 24-12-1977 న ఇచ్చిన చార్జి మెమొరాండమ్‌లో చేసిన ఆరోపణలపై తే 1-4-1978 న ఉదయం గం. 10-30 లకు యింక్వయిరీ ఆఫీసరు శ్రీ ఆర్. రామకృష్ణంరాజుగారిచే సదరు బ్యాంకు భవనమునందు విచారణ (Enquiry) జరుపబడును కావున శ్రీ ఎం. అదెన్న, సూపర్‌వైజరు తన ఆక్షేపణలను యింక్వయిరీ ఆఫీసరుగారి సమక్షములో తెలుపుకొనవలసినదిగా యిందుమూలముగా తెలియజేయడమైనది. శ్రీ ఎం. అదెన్న సదరు ఇక్వయిరీకి హాజరు కాకపోయినట్లయితే నిర్ణయించిన ప్రకారము యింక్వయిరీ జరుపబడును.

ఆర్. రామకృష్ణంరాజు

ఇంక్వయిరీ ఆఫీసరు.

తక్కువ వ్యవధి టెండరు

Roc. 4/6973/76 Dated 28-3-78

1978-79 సం॥ అనగా 1-4-78 తేది నుండి 31-3-79 వరకు నెల్లూరు పురపాలకసంఘమునందు నిర్వహింపబడుచున్న ప్రత్యేక ఆహార పథకపు కార్యక్రమమునందలి రొట్టెలను ప్రతి వారములో 5 రోజులు అనగా సోమవారంనుండి శుక్రవారం వరకు మధ్యాహ్నమునందు రొట్టెలను పంపిణీ కార్యక్రమము కొరకు రొట్టెలను ప్రతి ఉదయం రైల్వేస్టేషనుకు దగ్గర నుండి ఆహార కేంద్రములకు పంపిణీ చేయుటకు 27 వరకు ఆహార కేంద్రములకు అందజేయుటకు 5 (ఐదు) రిక్షాలు అవసరమైయున్నవి. కావున సదరు 5 రిక్షాలు త్రైవర్లతోసహా 1-4-78 తేదినుండి రోజు బాడుగలను తెలుపుతూ సీలువేసిన టెండర్లు నెల్లూరు మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుచేగాని మరి వారిచే అనుమతి పొందిన ఇతర అధికారులచే గాని 10-4-78 తేది సాయంత్రం 4 గంటలవరకు స్వీకరించబడును. టెండరు పెట్టదలచినవారు పైతేదీకగాని అంతకులోపుగాని రు 150/- లు ధరావత్తు మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందిన రశీదు టెండరుతో జత పరచి పంపవలయును. టెండర్లు సమక్షములో నిర్ణయించిన తేదీన సాయంత్రము 4.30 గంటలకు తెరువబడును. టెండరుదార్లు పెట్టినరేట్లు స్థానిక రేట్లకన్నా ఎక్కువగాయున్నయెడల ఏదైనా టెండరును కొట్టివేయుటకు కమీషనరువారికి అధికారము కలిగియున్నారు. పై కార్యక్రమమునందు రాబడు తక్కువ టెండరుదారుని రిక్షాలను వాడుకొనుటకు నిర్ణయించినచో ఈ పథకము నకును ఇతరములైన రవాణాసౌకర్యములు గవర్నమెంటువారిచే యేర్పడు వరకుమాత్రమే అమలునందు ఉండును ఇతర విషయములు మునిసిపల్ ఆఫీసు పనివేళలయందు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

డి. ఆర్. గోపాల్‌పట్నాయక్,

కమీషనర్.

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

లేదు. కాబట్టి హాషిం, వెంకటస్వామి గార్ల మంత్రి పదవులకు తిలోదకాలివ్వక తప్పదన్నమాట.

